మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
గురువారం , 17, సెప్టెంబర్, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM

## వైభవంగా తెలంగాణ

# ప్రజా పాలన దినోత్సవం

- పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి
- అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి
- సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం
- రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మోదీకి రాహుల్, ఖర్గే శుభాకాంక్షలు..

### ఆయురారోగ్యాలతో ఉండాలని

# ఆకాంక్ష



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ ఆరోగ్యంగా, సుదీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ప్రధాని నరేంద్ర మోదీ జీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీకి శుభాకాంక్షలు చెబుతూ.. మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది కూడా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ కూడా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం, సంతోషంతో సుదీర్ఘ జీవితం గడపాలని ఆకాంక్షించారు. 2014 నుంచి కేంద్రంలో మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోంది. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాల్లో మోదీ కీలకంగా వ్యవహరించారు.

## అన్యాయాన్ని ఎదిరించడం

# తెలంగాణ గడ్డ స్వభావం



**హైదరాబాద్:** తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని అభివర్ణించారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ప్రజా చైతన్యాన్ని రగిలించిందని తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరి చాయిసమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ తెలంగాణ గడ్డ స్వభావమని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతలు చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయని గుర్తు చేశారు. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడిందని, నిజాం ఆంధ్ర మహాసభ, హైదరా బాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు రగిలాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాటం చేశారని అన్నారు. రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సిం హా రెడ్డి, చాకలి ఐలమ్మ వంటి యోధులు పోరాటాలకు నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారని వివరించారు.

## మహనీయుల పోరాటాలు

# కొత్త తరానికి స్ఫూర్తినిస్తాయి




**హైదరాబాద్:** మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. 1947 ఆగస్టు 15 నుంచి జాతి నిర్మాణం కోసం పోరాటం మొదలైందని తెలిపారు. హైదరాబాద్ విముక్తి కోసం 1948లో ఆపరేషన్ పోలో చేపట్టారని, పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. భారత్‌లో హైదరాబాద్ అంతర్భాగం కావడానికి మహనీయులు బలిదానాలు చేశారని స్మరించుకున్నారు. హైదరాబాద్ విముక్తిలో సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్ కృషి ఎంతో ఉందని, అది బలమైన భారత్ నిర్మాణానికి దోహదం చేసిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి మీద పాట రూపంలో అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. ఇది అందరినీ ఆకట్టుకుంది. నిజాంకు వ్యతిరేకంగా యోధుల పోరాటాలు ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్?రెడ్డి నిజాం అద్భుత పాలన చేశాడన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యలు శోచనీయమని నిప్పులు చెరిగారు. నిజాం అంత మంచి పాలకుడైతే నాటి రావి నారాయణరెడ్డి, రాంజీగోండ్ చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సుద్దాల హనుమంతు, నారాయణరావు పవార్, సురవరం ప్రతాపరెడ్డి వంటి గొప్ప గొప్ప యోధులు ఎందుకు పోరాటాలు చేశారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. నిజాం మీద భారత ఆర్మీ ఎందుకు యుద్ధం చేసిందో చెప్పాలని అన్నారు.

## రేవంత్ ఆస్తులు.. కేసీఆర్ ఆస్తులపై

# విచారణ జరపాల్సిందే



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని.. అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అంటూ వ్యాఖ్యానించారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వమంటూ దుయ్యబట్టారు. శిఖర సమానమైన కేసీఆర్‌పై రేవంత్ నోరుపారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి వరకు కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉన్నాయన్నారని.. ఇప్పుడేమో కేసీఆర్‌కు 67 ఎకరాలు ఉన్నా యంటున్నారన్నారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద పదవిలోకి మారినా.. రేవంత్ బుద్ధి మారడం లేదంటూ విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ పుట్టినప్పుడు ఇల్లు రెండెకరాల్లో ఉండేది..మా తాతకు వందల ఎకరాల భూమి ఉండేది. ఇప్పుడు 67 ఎకరాల భూమి ఉండటం తప్పా?.. నేను యూఎస్‌లో ఉద్యోగం చేసి సంపాదించుకున్నా. రేవంత్ డిగ్రీ ఏడేళ్లు చదివినట్టు సర్టిఫికెట్స్ చెప్తున్నాయి..

## కారులో పేలిన పవర్ బ్యాంక్. ఎమ్మెల్యేకు తృటిలో

# తప్పిన ప్రమాదం



**మహబూబాబాద్:** డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఎమ్మెల్యే కారులో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రాంచంద్ర నాయక్ ఎలాంటి గాయాలు కాకుండా బయటపడగా.. ఆయన డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం (గురువారం) ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ప్రజాపాలన ఉత్సవాల్లో పాల్గొని జెండా ఆవిష్కరించేందుకు మహబూబాబాద్ కలెక్టరేట్‌కు ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ బయలుదేరారు. అయితే, చింతపల్లి వద్దకు రాగానే ఆయన ప్రయా ణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పవర్ బ్యాంక్ పేలడంతో కేబిన్‌లో మంటలు వ్యాపి ంచాయి. అప్రమత్తమైన ఎమ్మెల్యే, సిబ్బంది వెంటనే వాహనం నుంచి బయటకు దిగడంతో ప్రమాదం తప్పింది. అయితే, డ్రైవర్‌కు మాత్రం స్వల్ప గాయాలు అయ్యా యి. అనం తరం రాంచంద్రనాయక్ మరో వాహనంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయ లుదేరారు. ఎమ్మెల్యే కారులో మంటలు వ్యాపించాయన్న వార్త సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో ఆయన అభిమానులు, నియోజకవర్గ ప్రజలు ఆందోళనకు గుర య్యారు. ఆయన ప్రమాదం నుంచి తప్పిం చుకున్నారని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇన్‌స్పెక్టర్,

# సబ్-ఇన్‌స్పెక్టర్



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా** కీసరలో రేషన్ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణా కేసులో నిందితుడి నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు పోలీసు అధికారులు పట్టుబడ్డారు. కీసర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఆంజనేయులు, సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) జ్ఞానేందర్ రెడ్డి ఓ అక్రమ బియ్యం వ్యాపారి నుంచి రూ. 5 లక్షలు లంచం తీసుకుంటుండగా నిన్న అర్ధరాత్రి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడిన కేసుకు సంబంధించి నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు సీఐ ఆంజనేయులు రూ. 10 లక్షలు డిమాండ్ చేశారు. చివరకు రూ. 8.5 లక్షలకు ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా, ఈ నెల 2వ తేదీన ఫిర్యాదుదారుడి నుంచి మొదటి విడతగా రూ. 3.5 లక్షలు తీసుకున్నారు. మిగిలిన రూ. 5 లక్షల కోసం వారు ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా వ్యూహంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, కీసర పెద్దమ్మ చెరువు సమీపంలో బాధితుడి నుంచి సీఐ, ఎస్ఐ నగదు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ.

### చి ల్ల పల్లె గ్రామపంచాయతీలో ఘనంగా వేడుకలు.





**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంతని మండలశీ చిన్న పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ గో ప్ సంతోష్ కుమార్ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రాధాన్యతను వివరించారు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ సేవలను మరింత సమర్ధవంతంగా అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వార్డ్ సభ్యులు అంగన్వాడి టీచర్స్ సరిత రాజ్యలక్ష్మి హెల్త్ సెంటర్ డాక్టర్ శ్రీజ ఆశా వర్కర్ ప్రమీల లక్ష్మి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు . అలాగే చిల్లపల్లె గ్రామ యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న నరేష్ కుమార్ ను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నుకున్నందుకు గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగాశాలువాకప్పిసన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 17కూసుమంచి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం





**కూసుమంచి, సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) టి. జస్వంత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల భాగస్వామ్యంతో సాగుతున్న పాలనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం అందరూ కలిసి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో దేశభక్తి, ప్రజాసేవా స్ఫూర్తి ప్రతిబింబించింది.

## గుగ్గిళ్లలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన-సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య



**బెజ్జంకి, సెప్టెంబర్ 17 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాపాలన స్ఫూర్తితో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లావణ్య మోహన్, పంచాయతీ కార్యదర్శి వంశీ, కారోబార్ , వీవోఏలు లక్ష్మణ్, భాగ్య, అంగన్వాడీ టీచర్ శోభ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్దూరు,దూళిమిట్టలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**మద్దూరు సెప్టెంబర్ 17, ప్రజా వాణి,**



మద్దూరు,దూలిమిట్ట మండలాల్లోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అధికారులు,సర్పంచులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు, దూలిమిట్ట తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్ ఏ. జి రహీమ్,శ్యామ్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రామ్ మోహన్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహమ్మద్ ఆసీఫ్, కస్తూర్బాలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రజిత,మద్దూరు,దూలిమిట్ట బాలుర వసతి గృహాల్లో వార్డెన్లు చక్రధర్,సుధాకర్, ఇందిరా క్రాంతి వెలుగు కార్యాలయంలో అధ్యక్షురాలు స్రవంతి, రైతు వేదికలో ఏ ఓ రామకృష్ణ, అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్,అర్ ఐ కృష్ణ,సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్,ఏ పి ఓ మంజుల, ఏ పి ఎం ప్రకాశం, సి సి లు మహేందర్,కనకచంద్రం, ఆయా గ్రామాల జి పి ఓలు పాల్గొన్నారు.

# పటేల్‌గూడ అభివృద్ధిలో నితీష్ శ్రీకాంత్ చొరవ!

- కాలనీ వాసుల చిరకాల కోరికకు కార్యరూపం..
- బీహెచ్‌ఈఎల్ మెట్రో ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**అమీన్పూర్, సెప్టెంబర్ 17 (ప్రజావాణి):** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పటేల్‌గూడ మాజీ సర్పంచ్ ఈర్ల నితీష్ శ్రీకాంత్ మరో అభివృద్ధి పనికి చొరవ చూపారు. బీహెచ్‌ఈఎల్ మెట్రో ఎన్‌క్లేవ్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు లభించడంతో రోడ్ నంబర్--9లో పనులు గురువారం ప్రారంభమయ్యాయి. కాలనీ వాసులతో కలిసి నితీష్ శ్రీకాంత్ కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీలోని రోడ్ నంబర్ 6, 9, 12లకు సీసీ రోడ్లు మంజూరు కాగా.. తొలుత రోడ్ నంబర్--9 పనులు ప్రారంభమయ్యాయి. ఏళ్లుగా రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసుల సమస్యను పరిష్కరించేందుకు నితీష్ శ్రీకాంత్ స్థానికులతో సమన్వయం చేస్తూ సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పనుల మంజూరుకు కృషి చేసినట్లు కాలనీ వాసులు తెలిపారు. చిరకాల కోరికకు పరిష్కారంబీహెచ్‌ఈఎల్ మెట్రో



ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు .. సీసీ రోడ్లు తమ ఎన్నో ఏళ్ల కల, చిరకాల కోరిక అని పేర్కొన్నారు. సమస్యను పట్టించుకుని పనులు మంజూరయ్యేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నితీష్ శ్రీకాంత్ ప్రజల సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధి పనుల కోసం చొరవ తీసుకోవడాన్ని అభినందించారు. రోడ్ల మంజూరుకు కృషి చేసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, పటేల్‌గూడ మాజీ సర్పంచ్ ఈర్ల నితీష్ శ్రీకాంత్‌లకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు.

# “బైరాన్ పల్లి”అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర టి పి సి సి కార్యదర్శి కొండల్ రెడ్డి

**మద్దూరు సెప్టెంబర్ 17, ప్రజా వాణి,**

తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని బైరాన్ పల్లి గ్రామ బురుజు వద్ద అమరవీరులకు రాష్ట్ర టి పి సి సి కార్యదర్శి, మాజీ జడ్ పి టి సి గిరి కొండల్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన
మాట్లాడుతూ
నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలకు
వ్యతిరేకంగా ప్రాణాలు ప్రాణంగా పెట్టి పోరాడిన
అమరవీరుననుస్మరించుకుంటూ
స్వేచ్ఛ గగనాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన
వీర యోధులకు వందనాలు సమర్పిస్తూ
తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో
దూల్మిట్ట మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్,
గ్రామ పెద్దలు యువకులు
మరియు గ్రామా శాఖ అధ్యక్షులు
జిల్లా కార్య దర్శులు
తదితరులు పాల్గొన్నారు.



# పోచారంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**ప్రజావాణి -- కూసుమంచిసెప్టెంబర్ 17**

కూసుమంచి మండలం పోచారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జాతీయ



పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై కార్యక్రమంలో పాల్గొన్నవారు చర్చించారు. ఈ వేడుకల్లో పోచారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ సందర్భంగా అందరూ గౌరవ వందనం సమర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమం దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పేలా సాగింది. ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఐక్యత, సమష్టి కృషి అవసరమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు.

## కళ్లేపల్లిలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన-సర్పంచ్ బిగుల్లా మోహన్

**బెజ్జంకి, సెప్టెంబర్ 17 (ప్రజావాణి)**





సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కళ్లేపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిగుల్లా మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, సమైక్యతా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినీత్ గౌడ్,కార్యదర్శి ఆకుల రాకేష్, వార్డు సభ్యులు మంకాల మోహన్, నిశని అనిల్, మంకాల మిథున్, ఒగ్గు కనుకయ్య, వేదిరే సతీష్, కారోబార్ స్వామి, అంగన్వాడీ టీచర్లు భూలక్ష్మి, కవిత, సీఏ అశ్విని, ప్రీమ్ బిచ్చతి తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం కేసులో బేరం.. ఏసీబీకి చిక్కిన ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్



**కీసరసెప్టెంబర్ 17( ప్రజావాణి ప్రతినిధి )**

రేషన్ బియ్యం కేసులో నిందితులకు బెయిలు ఇప్పిచ్చేందుకు పది లక్షలు డిమాండ్ చేసిన కీసర సీఐ ఆంజనేయులుఎస్సై జ్ఞానేందర్ రెడ్డి పై ఎసిపి అధికారులు దాడులు చేశారు కీసర చెరువు వద్ద ఐదు లక్షలు తీసుకుంటున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డిని ఎసిపి అధికారులు పట్టుకున్నారు రేషన్ బియ్యం కేసులో నిందితుల నుంచి కొంతకాలంగా లంచం డిమాండ్ గురి చేస్తున్నారని ఏసీబీ అధికారులను సంప్రదించాడు ఏసిపి అధికారులు గొల్లపల్లి కీసర చెరువు వద్ద వినాయక నిమగ్నంలో ఉండగా ఎస్సై జ్ఞానందరెడ్డిని అయిదు లక్షల లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు గత కొంతకాలంగా వేధిస్తున్నారని ఏసీబీ అధికారులకు తెలిపారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com